అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

- నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి
- వనపర్తి బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు రమేశ్

అమరచింత, జూలై 5 : అక్రమ అరెస్టులతో సీఎం రేవంత్‌రెడ్డి నిరుద్యోగుల ఉద్యమాన్ని ఆపలేరని బీఆర్ఎస్వీ వనపర్తి జిల్లా నాయకుడు తోకలి రమేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్‌రెడ్డి నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని హైదరాబాద్‌లో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో శుక్రవారం చే పట్టిన ఆందోళనకు వెళ్లకుండా ముందుస్తుగా తోకలి రమేశ్‌తోపాటు బీఆర్ఎస్వీ నాయకులు ప్రేమ్‌కుమార్, డీసీ పురోషోత్తం తదితర నేతలను అమరచింత పోలీసులు అరెస్టు చేసి సొంత పూచికత్తుపై విడుదల చేశారు. అనంతరం పోలీసుస్టేషన్ ఆవరణలో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల మ్యానిఫెస్టోలో నిరుద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని, అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ఇచ్చిన హామీని రెండు వందల రోజులు గడిచినా నిలబెట్టుకోలేక పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు అండగా నిలిచిన బీఆర్ఎస్వీ నేతలను అరెస్టు చేసినంత మాత్రాన ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు. తక్షణమే నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

నిరుద్యోగుల ముందస్తు అరెస్టు

అయిజ, జూలై 5 : టీజీపీఎస్సీ ముట్టడికి వెళ్తారనే సమాచారంతో నిరుద్యోగ జాక్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని టీజీపీఎస్సీ ముట్టడికి నిరుద్యోగ జాక్ పిలుపునిచ్చింది. దీంతో పట్టణంలోని జాక్ నాయకులను శుక్రవారం తెల్లవారు జామునే అరెస్టు చేశారు. సాయంత్రం సొంత పూచికత్తుపై ఎస్సై విజయ్‌భాస్కర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జాక్ నాయకుడు రాముడు మాట్లాడుతూ డీఎస్సీ పోస్టులను పెంచాలని, పోటీపరీక్షల సన్నదమయ్యేందుకు మూడునెలలు గడువు ఇవ్వాలని, జాబ్ క్యాలెండర్‌ను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భరత్‌రెడ్డి, బ్రహ్మయ్యచారి, భగత్‌రెడ్డి ఉన్నారు.

గద్వాలలో..

గద్వాల అర్బన్, జూలై 5: విద్యార్థి సంఘం నాయకులపై అక్రమంగా అరెస్ట్‌చేసి ఉద్యమాన్ని అణిచివేయడానికి ప్రయత్నం చేసినా వృథా ప్రయాసమే తప్పా ఉద్యమం ఆగదని విద్యార్థి సంఘం నాయకుడు మన్యం పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని టీజీపీఎస్సీ కార్యాలయని ముట్టడించేందుకు విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. పోలీస్‌లు అప్రమత్తమై విద్యార్థి సంఘం నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేశారు. అందులో భాగంగానే విద్యార్థి సంఘ నాయకుడు మణ్యంను గద్వాల టౌన్ పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు.

కొత్తకోటలో బీఆర్ఎస్ నేత జనుంపల్లి కిరణ్‌ను బైండోవర్ చేసిన కొత్తకోట పోలీసులు

బీఆర్ఎస్ నేత ముందస్తు బైండోవర్

కొత్తకోట, జూలై 5: నిరుద్యోగుల ధర్నాకు తరలుతారనే ఉద్దేశంతో బీఆర్ఎస్ నేత జనుంపల్లి కిరణ్‌ను కొత్తకోట పోలీసులు శుక్రవారం ముందస్తుగా అరెస్టుచేసి బైండోవర్ చేశారు. అనంతరం సొంతపూచికత్తుపై విడిచిపెట్టారు. ఈ సందర్భంగా జనుంపల్లి కిరణ్ మాట్లాడుతూ.. ప్రజాపాలనలో నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని, తక్షణమే డీఎస్సీని వాయిదా వేయాలని డిమాండ్ చేశారు.

వనపర్తి జిల్లా కేంద్రంలో బీజేవైఎం నాయకులను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు

ముందస్తు అరెస్ట్‌లు

వనపర్తి టౌన్, జూలై 5: వనపర్తి జిల్లా కేంద్రంలో నిరుద్యోగులు తలపెట్టిన ఛలో హైదరాబాద్ ముట్టడిని నిలువరించేందుకు జిల్లాలో పోలీసులు ముందస్తు అరెస్ట్‌లు చేశారు. శుక్రవారం బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు రాజు, ఉపేంద్ర, రవి, బచ్చురాం, సీహెచ్ శ్రీకాంత్‌ను ముందస్తు అరెస్ట్‌లు చేసి ఠాణాకు తరలించి, సాయంత్రం వ్యక్తిగత పూచికత్తుతో విడుదల చేశారు.

ఉద్యమం ఆపే ప్రసక్తే లేదు..

ధరూరు, జూలై 5: అక్రమ అరెస్ట్‌లతో హామీలను తుంగలో తొక్కాలనుకుంటుందని, ఉద్యమం ఆపే ప్రసక్తే లేదని ఏబీవీపీ నాయకుడు సురేశ్ అన్నారు. ముందస్తు అరెస్ట్‌లో భాగంగా ఏబీవీపీ మండల నాయకుడు సురేశ్‌ను పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచికత్తుపై విడిచిపెట్టారు.

అరెస్ట్ చేయడమేన ప్రజాపాలనా?

గట్టు, జూలై 5: ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా, ప్రశ్నించే విద్యార్థి సంఘం నాయకులను అర్ధరాత్రి అరెస్ట్ చేసి భయభ్రాంతులకు గురి చేయడమేన ప్రజాపాలనా అని పీడీఎస్‌యూ జిల్లా నాయకులు హాలీంపాషా, కార్యదర్శి శివకుమార్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థి సంఘ నాయకులను ముందస్తు అరెస్ట్‌లకు ఆదేశించిన నేపథ్యంలో గట్టు మండల పోలీసులు విద్యార్థి నాయకులను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు.

అమరచింత పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసిన బీఆర్ఎస్వీ నాయకులు

ధరూరు ఠాణా ఎదుట ఏబీవీపీ నాయకుడు సురేశ్

గట్టు ఠాణాలో అరెస్ట్‌చేసిన విద్యార్థి సంఘం నాయకులు

పాఠశాలల్లో పనులు పూర్తిచేయాలి

- ఇన్‌చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్

అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్

వనపర్తి, జూలై 5: అమ్మ-ఆదర్శ పాఠశాలల్లో చేపడుతున్న పనులను జూలై 15 లోగా పూర్తి చేయాలని ఇన్‌చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో అమ్మ- ఆదర్శ పాఠశాల పనుల పురోగతిపై డీఈవో గోవిందరాజులు, ఇంజినీరింగ్ అధికారులు మల్లయ్య, దేశ్యానాయక్, శ్రీనివాస్, ఏఈలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఒక్కో మండలం వారీగా ఒక్కో శాఖ ద్వారా చేపట్టిన మౌలిక సదుపాయాలపై అధికారులతో సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు.

జెడ్పీ బాధ్యతలు స్వీకరణ

వనపర్తి, జూలై 5: జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ గడువు జూలై 4తో ముగియడంతో నిబంధనల ప్రకారం శుక్రవారం ఇన్‌చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారి బాధ్యతలను స్వీకరించారు. త్వరలో సమావేశం నిర్వహించిన అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహిస్తానని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ డిప్యూటీ సీఈవో రామమహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

పరిశుభ్రత లోపించరాదు

పెబ్బేరు, జూలై 5: పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతను విస్మరిస్తే ప్రాణాంతక వ్యాధులబారిన పడక తప్పదని ఇన్‌చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ హెచ్చరించారు. శుక్రవారం ఆయన పెబ్బేరు మున్సిపాలిటీతోపాటు గుమ్మడం, పాతపల్లి, యాపర్లలో పారిశుధ్య పనులు, పాఠశాలల నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రతి శుక్రవారం నిర్వహిం చే డ్రైడేపై అధికారులను ప్రశ్నించారు. కార్యక్రమంలో జెడ్పీసీఈవో యాదయ్య, హార్టికల్చర్ అధికారి సురేశ్, అదనపు డీఆర్డీవో నాగేంద్ర, డీఎల్‌పీవో రఘునాథ్, మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ, వైస్‌చైర్మన్ కర్రెస్వామి, కమిషనర్ ఆదిశేషు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల పరిశీలన

వనపర్తి టౌన్, జూలై 5: జిల్లా కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలను కలెక్టర్ సంచిత్ గంగ్వార్ శుక్రవారం పరిశీలించారు. హాస్టల్‌లో విద్యార్థుల భోజనం తదితర అంశాలను ప్రిన్సిపాల్ సౌమ్యను అడిగి తెలుసుకున్నారు.

ప్రొటోకాల్ ప్రకారమే పీహెచ్‌సీ ప్రారంభం

- తాజామాజీ ఎంపీపీ కృష్ణనాయక్

ఖిల్లాఘణపురం, జూలై 5: మండలంలోని కర్నెతండాలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ప్రొటోకాల్ ప్రకారమే నిర్వహించామని, మండలానికి సంబంధం లేని వ్యక్తులు అర్థంపర్థంలేని ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందని ఎంపీపీ కృష్ణనాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరులతో మాట్లాడారు. ఈనెల జూన్ 13న ఎమ్మెల్యే మేఘారెడ్డికి ఫోన్ చేసి కర్నెతండా పీహెచ్‌సీని ప్రారంభించేందుకు సమయం ఇవ్వాలని, మంత్రులను కూడా పిలిపిస్తే బాగుంటుందని మాట్లాడామన్నారు. 23వ తేదీన ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయలేదని పేర్కొన్నారు. పీహెచ్‌సీని జూన్ నెలాఖరు వరకు ప్రారంభించుకుందామని ట్టెం ఇవ్వాలని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌లో పీఏకు లేటర్ కూడా ఇచ్చామని తెలిపారు. అయినా ఎమ్మెల్యే తరపు నుంచి ఎలాంటి సమాచారం మాకు రాలేదని అన్నారు. దీంతో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిని కలిసి తమతోపాటు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను ఆహ్వానించి పీహెచ్‌సీని ప్రారంభించాలని కోరగా.. స్పందించిన చిన్నారెడ్డి ఈనెల 1న మంత్రి దగ్గరికి వెళ్లి విషయం చెప్పగా.. ప్రొటోకాల్ వివాదం రాకుండా ప్రారంభించుకోవాలని మంత్రి చెప్పారని చిన్నారెడ్డి చెప్పారన్నారు. కలెక్టర్ కూడా స్పందించకపోవడంతో ప్రొటోకాల్ ప్రకారం 3వ తేదీన ఆరోగ్య కేంద్రాన్ని ప్రా రంభించినట్లు పేర్కొన్నారు. ప్రారంభోత్సవానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, డీఎంహెచ్‌వో, టీజీఎంఎస్ఐడీ అధికారులు, ఏఈలు పాల్గొన్నారని చెప్పారు. సమావేశంలో బీఆర్ఎస్ నేతలు తదితరులు ఉన్నారు.

సౌత్‌జోన్‌హాకీ టోర్నీకి క్రీడాకారులు

హాకీ జూనియర్ నేషనల్ పోటీలకు ఎంపికైన జిల్లా హాకీ క్రీడాకారులు

వనపర్తి టౌన్, జూలై 5: హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో జూన్ 30న నిర్వహించిన తెలంగాణ రాష్ట్రస్థాయి హాకీ సెలక్షన్‌లో వనపర్తి బాలుర, బాలికల క్రీడాకారులు సౌత్‌జోన్ హాకీ జూనియర్ నేషనల్ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు తెలంగాణ జట్టుకు ఎంపికైనట్లు జిల్లా హాకీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బోలమోని కుమార్ తెలిపారు. బాలుర విభాగంలో భాస్కర్, హనుమంతు, రాంలాల్, దివాకర్, బాలికల విభాగంలో మమత, అనిత, పావని, మంజుశ్రీ ఎంపికయ్యారని పేర్కొన్నారు. ఈనెల 10 నుంచి 17వ తేదీవరకు ఏపీలోని కడపలో నిర్వహించే సౌత్‌జోన్ హాకీ జూనియర్ నేషనల్ పోటీల్లో పాల్గొంటారని, జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులు పోటీల్లో మంచి ప్రతిభ కనబర్చి రాష్ట్రానికి, జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. వనపర్తి జిల్లా క్రీడాకారులకు జాతీయ జట్టులో పాల్గొనే అవకాశం కల్పించినందుకు హాకీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు విజయ్‌కుమార్, బీంసింగ్‌కు జిల్లా హాకీ అసోసియేషన్ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను తెలంగాణ హాకీ వైస్ ప్రెసిడెంట్, మహబూబ్‌నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు మన్నెం, గద్వాల హాకీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆనంద్, జిల్లా హాకీ అసోసియేషన్ ట్రెజరర్ నిరంజన్‌గౌడ్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ రామ్మోహన్, జిల్లా హాకీ అకాడమీ కోచ్ జావిద్, సీనియర్ క్రీడాకారులు అభినందించారు.

డ్రంకెన్‌డ్రైవ్‌లో ముగ్గురికి జైలు శిక్ష

ఖిల్లాఘణపురం, జూలై 5: డ్రంకెన్‌డ్రైవ్‌లో ముగ్గురికి జైలుశిక్ష, ఒకరికి రూ.వేయి జరిమానా విధించినట్లు ఎస్సై శ్రీహరి తెలిపారు. మద్యం తాగి పట్టుబడిన వీరిని శుక్రవారం రెండో అడిషనల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరచగా.. మండలంలోని అప్పారెడ్డపల్లికి చెందిన చెన్నయ్య, సోలీపురానికి చెందిన కృష్ణయ్య, పర్వతాపురానికి చెందిన టక్కల శివకు రెండురోజుల జైలు శిక్ష విధించింది. అదేవిధంగా గద్వాలకు చెందిన కిష్టన్నకు రూ.వేయి జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 16K to 18K ఏజెంట్ కమిషన్ 6K. 9640258899, 9640468899.
NT-325758

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలి

గద్వాలటౌన్, జూలై 5: ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న మహిళను అగౌరపరుస్తూ మాట్లాడిన డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని బహుజన సమాజ్ వాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాంబాబు కోరారు. ప్రయాణికులపై దురుసుగా వ్యవహరిస్తూ మాట్లాడుతున్న డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ బహుజనసమాజ్ వాజ్‌పార్టీ నాయకులు శుక్రవారం డీఎం మంజులకు వినతి పత్రాన్ని అందజే శారు. కార్యక్రమంలో మణికుమార్ ఉన్నారు.

వనపర్తి డీఐఈవోగా రాధ

వనపర్తి టౌన్, జూలై 5: జిల్లా ఇంటర్ విద్యాధికారిగా ఖిల్లాఘణపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న కె.రాధను నియమిస్తూ రాష్ట్ర ఇంటర్ విద్యా డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు శుక్రవారం రాధ డీఐఈవోగా బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమంలో డీఐఈవో కార్యాలయ సూపరింటెండెంట్ నరేశ్, జూనియర్ అసిస్టెంట్ ఆనందం, టైపిస్ట్ శివకుమార్, రికార్డు అసిస్టెంట్ అబ్దుల్ రహీం, బాలరాజు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో నవదంపతులకు తీవ్రగాయాలు

అయిజ, జూలై 5 : రోడ్డు ప్రమాదంలో నవదంపతులకు గాయాలైన ఘటన కర్నూల్ జిల్లాలో చోటు చేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. శుక్రవారం అమావాస్యను పురస్కరించుకుని అయిజ పట్టణానికి చెందిన ప్రసాద్, నర్సమ్మ నవదంపతులు ద్విచక్ర వాహనంపై కర్నూల్ జిల్లాలోని ఉరుకుంద ఈరన్నస్వామిని దర్శనార్థం వెళ్లారు. తిరుగు ప్రయాణంలో గంగవరం గ్రామానికి సమీపంలో అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ట్రాక్టర్‌తో రోడ్డుపైకి వస్తున్న క్రమంలో ద్విచక్రవాహనాన్ని ఢీకొన్నది. ఘటనలో ద్విచక్రవాహనంపై ఉన్న దంపతులు ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. దీంతో రోడ్డుపై వెళ్తున్న అయిజకు చెందిన ఇతర భక్తులు చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ ద్వారా ఎమ్మిగనూర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం కుటుంబసభ్యులు కర్నూల్ దవాఖానకు తరలించారు.

రేషన్ బియ్యం పట్టివేత

కొత్తకోట, జూలై 5: మదనాపురం మండలం నుంచి షాద్‌నగర్‌కు బొలేరోలో రేషన్ బియ్యం తరలిస్తుండగా శుక్రవారం సాయిబాబా ఆలయం వద్ద పట్టుకున్నట్లు ఎస్సై మంజునాథ్‌రెడ్డి తెలిపారు. మదనాపురం గ్రామానికి చెందిన వడ్డెశివ బొలేరోలో 40 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా సమాచారం రావడంతో పట్టుకున్నట్లు తెలిపారు. డ్రైవర్ పరమేశ్వర్, ఓనర్ వడ్డె శివపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ నందకిశోర్‌కు అప్పజెప్పి పంచనామా నిర్వహిస్తున్నారు.

వనపర్తి మార్కెట్ యార్డు చైర్మన్‌గా బండారు శ్రీనివాస్‌గౌడ్

వనపర్తి, జూలై 5: జిల్లా, పట్టణ మార్కెట్ యార్డు చైర్మన్‌గా బండారు శ్రీనివాస్‌గౌడ్ ఎన్నికైనట్లు అగ్రికల్చర్ అండ్ కార్పొరేషన్ డిపార్ట్‌మెంట్ శాఖ ఏపీసీ సెక్రటరీ రఘునందన్‌రావు నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. చైర్మన్‌గా ఎన్నికైన శ్రీనివాస్‌గౌడ్ గతంలో కూడా కౌన్సిలర్, మార్కెట్ చైర్మన్‌గా పనిచేశారు. ప్రభుత్వం పూర్తిస్థాయిలో మార్కెట్ కమిటీని ఎన్నుకున్నట్లు జీవో విడుదల చేసింది. అలాగే వైస్ చైర్మన్‌గా కొత్తకాపు రామకృష్ణరెడ్డి తోపాటు మరో 12 మంది సభ్యులుగా ఎన్నికయ్యారు.

బొలేరో, బైక్ ఢీ: వ్యక్తి మృతి

వనపర్తి, జూలై 5: బొలేరో, బైక్ ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో వ్యక్తి మృతిచెందగా.. మరొకరికి తీవ్రగాయాలైన ఘటన నాగవరం సమీపంలో శుక్రవారం చోటుచేసుకున్నది. రూరల్ ఎస్సై కథనం ప్రకారం కొత్తకోట మండలం పామాపురం గ్రామానికి చెందిన మహేశ్(30), సాయిబాబా పల్సర్‌పై కొత్తకోట నుంచి వనపర్తికి వస్తున్నారు. వనపర్తి నుంచి కొత్తకోటకు వస్తున్న బొలేరో వేగంగా పల్సర్‌ను ఢీకొనడంతో మహేశ్ అక్కడికక్కడే మృతిచెందగా.. సాయిబాబాకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు వెంటనే వారిని వనపర్తి జిల్లా జనరల్ దవాఖానకు తరలించారు. మహేశ్ భార్య మాధవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై జలంధర్‌రెడ్డి తెలిపారు.

సింగరేణి బొగ్గుబ్లాకుల ప్రైవేటీకరణ ఆపాలి

- ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా

గద్వాల, జూలై 5: సింగరేణి బొగ్గుబ్లాకుల ప్రైవేటీకరణ ఆపాలని ఏఐటీయూసీ, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి నర్సింహ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆ సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. బీజేపీ మోదీకి అధికారం ఇచ్చింది ప్రభుత్వ, ప్రజా సంపదను అమ్మడానికా అని ప్రశ్నించారు. మోదీ కార్పొరేట్ల కోసం ప్రధాన మంత్రిగా ఉన్నారా అనేది బీజేపీ సమాధానం చెప్పాలన్నారు. సింగరేణి బొగ్గు గనులను ప్రైవేటీకరించి అమ్ముకునేందుకు బీజేపీ ప్రయత్నిస్తుందని దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ప్రకృతి ప్రసాదించిన సహజ వనరు ప్రతిపౌరుడికి దక్కాలని.. భూమ్మీద వ్యక్తుల కోసం కాకుండా ప్రభుత్వానికి హక్కు ఉండాలని చెప్పారు. కేంద్రం తీసుకున్న నిర్ణయం వెంటనే ఉపసంహరించుకోవాలని హెచ్చరించారు. అనంతరం కలెక్టరేట్ ఏవో భద్రప్పకు వినతిపత్రం అందజేశారు. ధర్నాలో ఆయా సంఘాల నాయకులు నర్సింహ, రఘు, గజేంద్ర, విష్ణు, నరేశ్, ప్రభుదాస్, ప్రవీణ్, ధర్మన్న, పరశురాం, భాస్కర్ పాల్గొన్నారు.

గద్వాలలో ఆందోళన చేస్తున్న కార్మిక సంఘాల నాయకులు

కేంద్రం బొగ్గుగనుల వేలం ఆపాలి

వనపర్తి/వనపర్తి టౌన్, జూలై 5: శ్రావణపల్లి బొగ్గు బ్లాక్‌ను కేంద్రం వేలం వేయ్యడాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట సీపీఎం, సీపీఐ, సీపీఐఎంఎల్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అదేవిధంగా పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అదనపు కలెక్టర్ నగేశ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి జబ్బార్, సీపీఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, సీపీఐఎంఎల్ జిల్లా కార్యదర్శి హనుమంతు మాట్లాడుతూ.. సింగరేణి కంపెనీ కూడా ప్రైవేట్ సంస్థలతో వేలం పాటల్లో పోటీపడాలని నిర్ణయించడం సిగ్గుచేటని, శ్రావణపల్లిలో సింగరేణి సంస్థ బొగ్గు తవ్వాలని కానీ వేలంపాట ద్వారా ప్రైవేట్ సంస్థలకు అవకాశం ఇవ్వడం సరైది కాదన్నారు.ఈ ప్రయత్నం ప్రజలు అడ్డుకోవాలన్నారు. కార్యక్రమంలో వామపక్షాల నేత లు ఆంజనేయులు, బాల్‌రెడ్డి, రాజు, రమేశ్, కుర్మ య్య, మదన్, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తిలోకలెక్టరేట్ ఎదుట ధర్నా చేపడుతున్న వామపక్షాల నేతలు

ఛాంపియన్‌షిప్ పోటీలకు జిల్లాజట్టు ఎంపిక

వనపర్తి టౌన్, జూలై 5: హైదరాబాద్‌లోని గోపిచంద్ అకాడమీలో ఈ నెల 7న నిర్వహించే రాష్ట్రస్థాయి కిడ్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలకు శుక్రవారం జిల్లా జట్టును ఎంపిక చేసినట్లు అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాకిటిశ్రీధర్, నర్సింహ తెలిపారు. జిల్లా కేంద్రంలోని బాలకిష్టయ్య అండర్ 8,10,12 విభాగాల్లో బాల, బాలికల జట్లను ఎంపిక చేసినట్లు చెప్పా రు. అందులో అండర్-12విభాగంలో బాలుర కార్తీక్ లాంగ్ జంప్, రియాజ్ 600 మీటర్స్, ప్రకాశ్ 400మీటర్ల పరుగు, బాలికలలో సి.మీనాక్షి లాంగ్‌జంప్, అమృత 100మీటర్ల పరుగు, దివ్య400 మీటర్ల పరుగు, అండర్-10లో బాలుర ఫరీద్ లాంగ్‌జంప్, సీతారాం 300 మీటర్ల పరుగు, బాలికలలో మీనాక్షి 300 మీటర్ల పరుగు, అండర్-8 విభాగంలో సహస్ర స్టాండింగ్ బ్రాడ్‌జంప్‌కు ఎంపికైనట్లు తెలిపారు.

పోటీలను ప్రారంభిస్తున్న అథ్లెటిక్స్ సభ్యులు

కాంగ్రెస్ నాయకుల కబ్జాలకు ఖాకీల అండ

- పొలం తగదాలో దగ్గరుండి పొలం దున్నించిన పోలీసులపై ఆరోపణలు
- ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్ కావడంతో విషయం వెలుగులోకి..
- కేటీదొడ్డి మండలంలో చోటుచేసుకున్న ఘటన

గద్వాల అర్బన్, జూలై 5: కాంగ్రెస్ నాయకులు పొలం కబ్జాలకు పాల్పడితే.. వారిని రక్షించేందుకు ఖాకీలు అండగా నిలుస్తున్న వైనం జిల్లాలో వెలుగులోకి వస్తున్నాయి. కాంగ్రెస్ నాయకులు ప్రజలను భయాందోళనకు గురిచేసి పోలీసుల అండదండలతో తాము అనుకున్న పనులు నెరవేర్చుకుంటున్నారు. ఈ వ్యవహారం జిల్లాలోని కేటిదొడ్డి మండలంలో శు క్రవారం వెలుగులోకి వచ్చింది. కేటిదొడ్డికి చెందిన ఓ వ్యక్తికి తన పేరిట ఆరెఎకరాల వ్యవసాయ భూమి కలదు. తన పొలాన్ని కొందరు కాంగ్రెస్ నాయకులు కబ్జాకు పాల్పడుతున్నారని పోలీసులను ఆశ్రయిస్తే.. న్యాయం చేయాల్సిన పోలీసులు కబ్జా చేసిన వారికే వత్తాసు పలికినట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. తన పేరిట రికార్డ్, పట్టాదార్ పాస్‌బుక్ ఉన్నా.. తనను కాదని మరో వ్యక్తికి ఎలా న్యాయం చేస్తారని బాధితుడు పోలీసులను కోరినా.. అవేమీ పట్టనట్లు కబ్జా చేసిన వ్యక్తికే వంతన పాడారు. బాధితుడు కోర్టును ఆశ్రయించి ఓఎస్ నెంబర్ 144)2024 ఇంజక్షన్ ఆడర్ కాపీ పొంది పోలీస్‌స్టేషన్‌లో చూయించినా లాభంలేకుండా పోయింది. ఇంజక్షన్ ఆడర్ కాపీలు తమ ముందు ఏమి చెల్లవంటూ.. శు క్రవారం ఏకంగా కాంగ్రెస్ నాయకుడికి వత్తాసు పలుకుతూ.. బాధితుడి పొలంలో పోలీసును పెట్టించి ట్రాక్టర్‌తో దున్నించినట్లు తెలిసింది. ఈ వ్యవహారాన్ని కొందరు వ్యక్తులు సెల్‌ఫోన్‌లో చిత్రీకరించి సోషల్‌మీడియాలో పోస్ట్ చేయడంతో వైరల్‌గా మారింది. విషయంపై డీఎస్పీ సత్యనారాయణ వివరణ కోరగా.. ఈ విషయంపై పూర్తి స్థాయిలో విచారణ నిర్వహిస్తాన